


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 219, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2
మంగళవారం, 23-01-2024
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015



# కల నెరవేరిన వేళ..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన క్షణాలు రానేవచ్చాయి. అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూర్తయ్యింది. కృష్ణశిలతో అరుణ్ యోగి చేసిన ఈ విగ్రహం అందరినీ మంత్రముగ్ధులని చేస్తుంది. ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఎక్కడ చూసినా జైశ్రీరామ్ నినాదాలే వినిపించాయి. ప్రతి ఒక్కరూ రామ నామ జపంతో పునీతులయ్యారు.

ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ఠ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో సంబరాలు జరిగాయి. ప్రాణ ప్రతిష్ఠ వేడుకకి సినిమాకి చెందిన ప్రముఖులు, పలువురు రాజకీయ నేతలు, వ్యాపార వేత్తలు హాజరయ్యారు. సామాన్య ప్రజలకి ఈరోజు ఎటువంటి దర్శన భాగ్యం ఉండదు. జనవరి 23 నుంచి సాధారణ ప్రజలకి శ్రీరాముడి దర్శన భాగ్యం కలుగుతుంది. ప్రాణ ప్రతిష్ఠ జరిగిన రోజు సాయంత్రం 7.30 హారతి కార్యక్రమం జరిగింది.

### శ్రీరాముడి దర్శనం ఎలా చేసుకోవాలి?

బాల రాముడికి ప్రతి రోజు మూడు సార్లు హారతి ఇవ్వనున్నారు. ప్రతి హారతికి ముందు భోగ్ సమర్పిస్తారు. ఉదయం ఏడు గంటల నుంచి 11.30 వరకు భక్తుల సందర్శనార్థం ఆలయం తెరిచి ఉంటుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు భక్తులు దర్శించుకునేందుకు ఆలయాన్ని తెరిచి ఉంచుతారు. మధ్యాహ్నం రెండున్నర గంటల పాటు మాత్రం ఆలయ తలుపులు మూసి ఉంచుతారు.

### హారతిలో ఎలా పాల్గొనాలి?

రామ్ లల్లాకి మూడు సార్లు హారతి ఇస్తారు. ఉదయం 6.30 గంటలకి తొలి హారతి ఇవ్వనున్నారు. దీన్ని శృంగార్ హారతి అని పిలుస్తారు. మరల మధ్యాహ్నం 12 గంటలకి హారతి ఇస్తారు. రాత్రి 7.30 గంటలకి సంధ్యా హారతి ఇస్తారు. రామ మందిర నిర్వహణ బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకి అప్పగించింది. రామలయంలో ఇచ్చే హారతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముందుగా ఈ ట్రస్ట్ నుంచి పాస్ తీసుకోవాల్సి ఉంటుంది. పాస్ పొందటం కోసం చెల్లుబాటు అయ్యే ఐడి ప్రూఫ్ చూపించాలి. హారతిలో పాల్గొనేందుకు శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ పెట్టిన నియమాల ప్రకారం ఒకేసారి 30 మందికి మాత్రమే అనుమతి ఉంటుంది. అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకోవడం కోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ హారతిలో పాల్గొనాలంటే మాత్రం తప్పనిసరిగా పాస్ తీసుకోవాలి.

### పాస్ పొందటం ఎలా?

శ్రీరామ భక్తులు హారతిలో పాల్గొనాలంటే పాస్ పొందాల్సి ఉంటుంది. సింపుల్ దశలు అనుసరించి మీరు హారతి కోసం పాస్ పొందవచ్చు. ముందుగా భక్తులు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అధికారిక వెబ్ సైట్ online.srjbtkshetra.org కి వెళ్ళాలి. మొబైల్ నెంబర్ ఉపయోగించి లాగిన్ అవాలి. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ కోసం ఓటీపీ నెంబర్ వస్తుంది. ఇప్పుడు మీ ప్రొఫైల్ లోకి వెళ్ళి హారతి లేదా దర్శనం కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి. తర్వాత అందుకు కావాల్సిన సమాచారం మొత్తం ఇచ్చి సబ్మిట్ చేయాలి. ఇప్పుడు మీకు పాస్ కనిపిస్తుంది. ఆలయానికి వెళ్ళే ముందు టెంపుల్ కౌంటర్ నుంచి పాస్ తీసుకోవాలి. ఇది చూపిస్తే హారతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

# వరుసగా నాల్గవ ఏడాది.."వైఎస్సార్ ఆసరా"

**రాజధాని వార్తలు, అమరావతి:** విశ్వసనీయతకు మారుపేరు జగనన్న ప్రభుత్వం అని మరోసారి రుజువు చేస్తూ.. స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీని త్రికరణ శుద్ధిగా నెరవేరుస్తూ..




గత పాలకులు రుణాలు కట్టొద్దు పొదుపు సంఘాల తరపున మేమే చెల్లిస్తామని 2014లో మేనిఫెస్టోలో పెట్టి మరీ, హామీ ఇచ్చి అమలు చేయని కారణంగా..

రాష్ట్రవ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ.. 4 వాయిదాల్లోఅదే అక్కచెల్లెమ్మలకు 2019 ఎన్నికల నాటికి %బాదీజ% తుది జాబితా ప్రకారం ఉన్నరూ. 25,571 కోట్ల రుణాన్ని తామే ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇప్పటికే 3 విడతల్లో రూ. 19,176 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం... ఇప్పుడు నాల్గవ విడతగా మరో రూ.6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్నిజనవరి 23 నుండి రెండు వారాల పాటు పండగ వాతావరణంలో 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78, 94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండలో నేడు (23.01.2024) శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేడు అందిస్తున్న వైఎస్సార్ ఆసరా లబ్దితో ఈ 56 నెలల కాలంలో నేరుగా DBT (ప్రత్యక్ష నగదు బదిలీ) ద్వారా అందించిన లబ్ధి రూ.2.50 లక్షల కోట్లు దాటింది

నేడు అందిస్తున్నరూ.6,394.83 కోట్లతో కలిపి" వైఎస్సార్ ఆసరా" క్రింద మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 25,571 కోట్లు ఇచ్చిన మాటను సంపూర్ణంగా నెరవేరుస్తూ..

వివిధ పథకాల ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మాత్రమే గత 56 నెలల్లో మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి...రూ. 2,66,772.55 కోట్లు

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా.. అమూల్, హిందుస్తాన్ లివర్, ఐ.టి.సి.&. అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, కాల్ గుడి, జియాన్, నినె, ఇర్మా, అయేకార్ట్, మహేంద్ర అండ్ ఖేతి వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపార మార్గాలు చూపించడంతో పాటు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్న ప్రభుత్వం


గత పాలకులు ఒక వైపు రుణాలు మాఫీ చేస్తామని మాట చెప్పి చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ పథకాన్ని సైతం రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. ఒకవైపు సుమారు రూ.3,036 కోట్ల వడ్డీని అక్క చెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధ వడ్డీ రూపేణా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేగాక "ఎ". "బి" గ్రేడ్ లో ఉన్న సంఘాలు కూడా "సీ", "డి" గ్రేడ్ లలోకి పడిపోయాయి.. %ఛీరూ%లు, అవుట్ స్టాండింగ్లు 18.36 శాతానికి చేరాయి

జగనన్న ప్రభుత్వంలో "వైఎస్సార్ ఆసరా", "వైఎస్సార్ సున్నావడ్డీ"ల ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు తిరిగి క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు (NPA). అవుట్ స్టాండింగ్ లు కూడా అప్పట్లో ఉన్న 18.36 శాతం నుండి 0.17 శాతానికి తగ్గాయి..

కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులతో అనుసంధానం చేసి జగనన్న ప్రభుత్వం అందించిన సహకారంతో ఇప్పటి వరకు 14,77,568 మంచి అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు. ఆవులు, గెదెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర వ్యాపారాలు చేపట్టి నెలకు రూ.7,000 నుండి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు.. అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్ లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ.10 నుండి రూ.22 వరకు అదనపు ఆదాయం, ఈ 56 నెలల్లోనే..

అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు వివిధ పథకాల (DBT, Non DBT) ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి అక్షరాల రూ. 2,66,772.55 కోట్లు..

వైఎస్సార్ ఆసరా మైలు రాళ్లు
మొదటి విడత, 11 సెప్టెంబర్ 2020
అందించిన లబ్ధి రూ.6,318.76 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 77,87,295
రెండవ విడత, 07 అక్టోబర్ 2021
అందించిన లబ్ధి రూ.6,439.52 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,75,539
మూడవ విడత, 25 మార్చి 2023
అందించిన లబ్ధి రూ.6,417.69 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,94,169
నాల్గవ విడత, 23 జనవరి 2024
అందించిన లబ్ధి రూ.6,394.83 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,94,169
వైఎస్సార్ ఆసరా ద్వారా 4 విడతల్లో అందించిన మొత్తం లబ్ధి రూ. 25,571 కోట్లు



# ఆయూబ్ ఖాన్ ను మచిలీపట్నం - పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించండి



- **ఆయూబ్ ఖాన్ ను మచిలీపట్నం (బందరు) పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించండి**

- **కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా ముస్లిం అభ్యర్థి అయూబ్ ఖాన్ ని ప్రకటించాలని ముస్లిం సంఘాలు కోరాయి.**

మచిలీపట్నం-పెడన : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం అభ్యర్థిగా పెడన నియోజవర్గం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్ పేరుని ప్రతిపాదిస్తే చాలా సంతోషకరమన్నారు. అందరు కలిసి గెలిపించుకుంటామని వారు తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ముస్లిం మైనార్టీలకు దాదాపు 4 లక్షల ఓట్లు ఉ న్నాయన్నారు. ఇక్కడి మచిలీపట్టణం ప్రాంతం నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క ముస్లిం అభ్యర్థిని పార్లమెంటుకు పంపలేదని, ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థినైనా ముస్లిం సోదరులు గతంలో సహకరించి గెలిపించారని వారన్నారు.

అదేవిధంగా అన్ని సామాజిక వర్గాలు అండగా నిలబడి ముస్లిం మైనార్టీ అభ్యర్థిని గెలిపించాలని ముస్లిం సంఘాలు ఆశిస్తున్నామన్నారు.



మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా అయూబ్ ఖాన్ పేరును అన్ని ముస్లిం మైనార్టీ సంఘాలు బలపరుస్తున్నాయన్నారు. కావున ఇతరులు కూడా ముస్లిం అభ్యర్థి అయూబ్ ఖాన్ కు అండగా ఉండాలని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నామని ముస్లిం నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, పఠాన్ కరీముల్లా ఖాన్, షేక్ బాబు, మౌలానా మహమ్మద్ జహీర్, ఉల్ ఖాదరి బక్షు గౌస్, ఆసిఫ్ తదితర ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మచిలీపట్టణం ప్రాంతం ప్రజా సేవలో అయూబ్ ఖాన్ అయన మాటల్లోనే...**

- 1987 జూనియర్ కళాశాల సాధించటంలో ప్రముఖ పాత్ర పోషించటం

- 1990లో పెడన పట్టణంలో పర్యావరణ పథకం అమలు ద్వారా మంజూరైన మొదటి సిమెంట్ రోడ్డు వేయటంలో మాదాటి నర్సింహారెడ్డి, మున్సిపల్ మంత్రి పేర్నికృష్ణ మూర్తి గారితో కలిసి ప్రధాన పాత్ర పోషించిన అయూబ్ ఖాన్

- 1991లో 26-7-1994న విధ్యుత్తు సబ్‌స్టేషన్‌ను అప్పటి మంత్రివర్యులు ధర్మాన ప్రసాద రావు ను ఆహ్వానించి ఎమ్మెల్యే పేర్నికృష్ణ మూర్తి గారితో కలిసి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించాను

- డ్రింకింగ్ వాటర్ - త్రాగు నీరూ సాధన కమిటీలో సభ్యునిగా ఉంటూ 1990లో ప్రభుత్వం ద్వారా డ్రింకింగ్ వాటర్ స్కిమ్ సాధించాము

- మే 9 1990లో తుఫాను సమయంలో కౌన్సిలర్ గా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ తుఫాను వల్ల ప్రభావితమైన లోతట్టు ప్రాంతాల ప్రజలను షెల్టర్‌లకు తరలించి, ఆహార, వసతి ఇంకా వైద్య సదుపాయాలను అందించే కార్యక్రములో భాగ స్వామ్యం ద్వారా ప్రజలకు సేవ చేయటం

- కౌన్సిలర్‌గా నవంబర్ 15 1998లో పిహెచ్‌సి (పబ్లిక్ హెల్త్ సెంటర్) మంజూరు చేసి , ఇంకా అమలు పర్చటంలో కీలక పాత్ర పోషించిన అయూబ్ ఖాన్

- అప్పటి పురపాలక శాఖ మంత్రివర్యులు మాధవరెడ్డి, పార్లమెంటు సభ్యులు కావురు సాంబశివరావు, శాసన సభ్యులు అంబటి బ్రాహ్మణయ్య గారితో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ త్రాగునీరు పథకం అమలుకు DCC సభ్యునిగా మున్సిపల కౌన్సిలరుగా సహకరించటం

- బషీర్‌బాగ్ చౌక్‌లో ప్రజల తరుపున విద్యుత్ ఆందోళనలో పాల్గొన్నాను. అప్పుడు సెప్టెంబర్ 2000 లో తలకు గాయం కావడంతో MEDWIN ఆసుపత్రిలో చేరటం జరిగింది

- 2000లో ఏపీ అసెంబ్లీ ప్రతిపక్షనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అనేక ప్రజా సంబంధిత కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అప్పుడు ప్రజా అందోళన కార్యక్రమంలో పాల్గొన్న అయూబ్ ఖాన్

- 2002లో కోస్తా జాతీయ రహదారి సాధన కమిటీ ప్రధాన కార్యదర్శిగా, మచిలీపట్నం పోర్టు సాధన కమిటీ కార్యదర్శిగా రిలే నిరహర దీక్షల కార్యక్రమాల లో ప్రధాన పోషించిన అయూబ్ ఖాన్

- 24-4-2005లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన పదవి నిర్వహణ

- దివంగత ముఖ్యమంత్రివర్యులు శ్రీ డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి గారీతో కలిసి నగారా బాటలో పాల్గొన్న అయూబ్ ఖాన్

- 2005లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేసి 15వ వార్డుకు కౌన్సిలర్‌గా ఎన్నిక

- మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నిక

- ఎమ్మెల్యే పేర్నినాని తొ(బందర్) మచిలీపట్నం రోడ్-బంటుమ్లి రోడ్డు-గుడివాడ రోడ్డు నుంచి 100 అడుగుల బైపాస్ రోడ్డుకు ప్రతిపాదించడంతో ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం భూసేకరణచేయించి, సేకరించిన భూములకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించి ఈ రహదారిని %చీఎ%216 రోడ్డు అధికారులు నిర్మించేలా ప్రయత్నం

- 2007లో ఎమ్మెల్యే పేర్ని నానితో కలిసి రిజర్వాయర్ కోసం ప్రతిపాదన చేసి, ప్రజా అవసరాలు & పట్టణ కార్యకలాపాల అభివృద్ధి కోసం నీటి పనుల కోసం 3 రిజర్వాయర్లను మంజూరు చేయించే ప్రయత్నము చేశాను

- 2008లో మెట్ట రైతుల అవసరాలు కోరకు మార్కెట్ యార్డ్ నందు రైతు మార్కేట్ ఏర్పాటు నకు కీలక పాత్ర పోషించాను. మున్సిపాలిటీ కంపోస్ట్ యార్డు కూడా మంజూర కోరకు కృషి

- 2009లో ఐతవరం గ్రామం నందు వసంత నాగేశ్వరరావు(మాజీ హెూంమంత్రి) ఇంటిలో ఎమ్మెల్యే అభ్యర్థి కోసం చర్చ జరిగింది, అక్కడ నేను కూడా ఎమ్మెల్యే సీటు కోసం ప్రయత్నం

- జోగి రమేశ్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి శ్రీ డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఆదేశాలు జారీ చేశారు. పెడన పట్టణ కార్యకలాపాలకు నాకు బాధ్యత అప్పగించిన దివంగత ముఖ్యమంత్రి శ్రీ డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి. నాకు రాజకీయ అవకాశాలు కల్పించి ప్రజలకు సేవచేసే హామీ ఇచ్చారు.

- 2009లో మున్సిపాలిటీ ఆదాయ అవసరాలను పూరించడం, 5-12-2009న 32.15 లక్షల IDSMT గ్రాంట్‌తో మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసి 23-09-2010న ప్రారంభించటంలో కీలక పాత్ర

- 29 నవంబర్ 2010న ఎంపీ వై.ఎస్. జగన్మోహన్గరెడ్డి గారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి లోక్ సభ స్థానానికి రాజీనామా చేయడంతో నేను (అయూబ్ ఖాన్) ఫ్లోర్ లీడర్ కౌన్సిల్ పదవికి కాంగ్రేస్ కూడా రాజీనామా చేశాను.

- శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారీని అనుసరించి ఆయనకు మద్దతు ఇచ్చాను.

## 2010 నుండి నేను (అయూబ్ ఖాన్) పాల్గొన్నా కార్యక్రమ వివరాలు

- లక్ష్య దీక్ష:
రైతులు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2010 డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 23, 2010 వరకు విజయవాడలో జగన్ 48 గంటల దీక్ష చేపట్టారు.

- జలదీక్ష:
న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, కృష్ణా ట్రిబ్యునల్ తీర్పుకు నిరసనగా ఆయన న్యూఢిల్లీలో 24 గంటల దీక్ష చేపట్టారు.

- జన దీక్ష:
విశాఖపట్నంలో పెట్రోల్ ఛార్జీల పెంపునకు నిరసనగా జనవరి 22, 2011న ఒకరోజు దీక్ష

- హరిత యాత్ర:
రావులపాలెం నుంచి పోలవరం వరకు పోలవరం ప్రాజెక్టును తక్షణమే చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ 2011 ఫిబ్రవరి 7 నుంచి 2011 ఫిబ్రవరి 10 వరకు నాలుగు రోజుల పాటు హరిత యాత్రను చేపట్టారు.

- ఫీజు పోరు:
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18, 2011 ఫిబ్రవరి 24, 2011 నుంచి ఒక వారం ఫీజు పోరును జగన్ చేపట్టినప్పుడు నా మద్దతు ప్రకటించాను

- రైతు దీక్ష:
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మే 15, 2011 నుంచి మే 17, 2011 వరకు మూడు రోజుల దీక్ష చేపట్టారు

- సాగు పోరు:
వ్యవసాయానికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జగన్ 2011 జూన్ 13న చిత్తూరులో ఒకరోజు ధర్నా చేపట్టారు

- మహా ధర్నా:
రైతుల కోసం జగన్ 2011 అక్టోబర్ 1న విజయవాడలో ఒకరోజు మహా ధర్నా చేపట్టారు

- పోరు:
వ్యవసాయానికి విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జగన్ అక్టోబర్ 11, 2011న వైఎస్ఆర్ జిల్లాలో కరెంట్ పోరు చేపట్టారు

- ఫీజు పోరు: విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2012 జనవరి 4న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జగన్ ధర్నా చేపట్టారు

- రైతు దీక్ష:
రైతుల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్‌లోని ఆర్మూర్‌లో జనవరి 10, 2012 నుంచి జనవరి 12, 2012 వరకు మూడు రోజుల దీక్ష చేపట్టారు

- బట్టల వ్యాపారుల కోసం ధర్నా:
నరసరావుపేటలో 2012 జనవరి 27న బట్టల వ్యాపారులపై వ్యాట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ జగన్ ధర్నాలో పాల్గొన్నారు

- ఓ చేనేత దీక్ష:
అనంతపురం జిల్లా దర్మవరంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగన్ 2012 ఫిబ్రవరి 12 నుంచి 2012 ఫిబ్రవరి 14 వరకు మూడు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు

- విద్యుత్ ధర్నా:
విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా 2012 ఏప్రిల్ 3న పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో జగన్ ధర్నాలో పాల్గొన్నారు

- విభజనకు నిరసనగా:
రాష్ట్ర విభజనకు నిరసనగా జగన్ చంచల్‌గూడ సెంట్రల్ జైలులో 2013 ఆగస్టు 25 నుంచి 31 ఆగస్టు 2013 వరకు ఏడు రోజుల నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో పోలీసులు ఆస్పత్రికి తరలించారు

- సమైఖ్యాంధ్ర దీక్ష:
రాష్ట్ర విభజనకు నిరసనగా జగన్ 2013 అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 9 వరకు లోటస్ పాండ్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు, దానిని పోలీసులు భగ్నం చేశారు

- చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జగన్ డిసెంబర్ 5, 2014న విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు

- రైతు దీక్ష:
రైతుల కోసం తణుకులో జనవరి 31, 2015 నుండి ఫిబ్రవరి 1, 2015 వరకు రెండు రోజుల దీక్ష చేపట్టారు

- ఓ సమర దీక్ష:
మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మోసపూరిత స్వభావాన్ని ఎత్తిచూపుతూ జూన్ 3, 2015 నుండి జూన్ 4, 2015 వరకు రెండు రోజుల దీక్ష చేపట్టారు

- రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జగన్ 2015 ఆగస్టు 10న జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగారు

- రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించడాన్ని నిరసిస్తూ 2015 ఆగస్టు 26న %జ=ణూ% కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు

- టంగుటూరు పొగాకు బోర్డు కార్యాలయం వద్ద పొగాకు రైతులకు ఎంఆర్‌పి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2015 సెప్టెంబర్ 30న ఓ రోజు ధర్నా చేపట్టారు

- ప్రత్యేక కేటగిరీ హెూదా కోసం నిరవధిక నిరాహార దీక్ష:
రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2015 అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13 వరకు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు


- పోలీసులు దీక్షను భగ్నం చేశారు
ఎస్సీ ఎస్టీ డిమాండ్ చేస్తూ 2016 మే 10న కాకినాడ కలెక్టరేట్ వద్ద ఒకరోజు ధర్నా చేశారు

- కడప, కర్నూలు, గుంటూరులో ఓదారపు యాత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అనుసరించాను

- శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు చే పట్టిన ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నాను

- విద్యాభ్యాసం :
మచిలీపట్నం హిందూ కళాశాల - ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ, జూనియర్ కళాశాల శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఇంటర్

**- అయూబ్ ఖాన్ తో రాజధాని వార్తలు ప్రతినిధి ముఖాముఖి**




## అంగన్వాడీలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు తెలుగుదేశం పార్టీ మద్దతు - కింజరాపు అచ్చెన్నాయుడు

అంగన్వాడీలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నెల 24వ తేదీన రాష్ట్ర అంగన్వాడీ కార్యకర్తలు పిలుపునిచ్చిన బంద్‌కు తెలుగుదేశం పార్టీ పూర్తిగా మద్దతిస్తుంది. అంగన్వాడీలపై జగన్‌రెడ్డి ఉక్కుపాదం మోపటం దుర్మార్గం. ప్రశ్నిస్తే దమనకాండకు పాల్పడతారా?. మాట తప్పడంలో.. మడమ తిప్పడంలో ఇప్పటికే ఎవరికీ సాధ్యంకాని రికార్డులను నెలకొల్పిన ముఖ్యమంత్రి జగన్.. అంగన్వాడీలను కూడా నిలువునా ముంచేశారు. వైకాపా ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానని జగన్ హామీ ఇచ్చారు. న్యాయ బద్ధమైన డిమాండ్‌లను పరిష్కరించక పోగా విధుల్లో చేరని వారిని ఉద్యోగాల్లో నుంచి తొలగిస్తారా? ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడైనా ఉందా?.

అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకు అంగన్వాడీలకు అండగా టీడీపీ పోరాటం చేస్తూనే ఉంటుంది. అంగన్‌వాడీలను తొలగిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలి.

## ఓట్ల నమోదులో తప్పుడు విధానాలు అవలంభించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఈవోకు ఫిర్యాదు చేసిన వర్ల రామయ్య

సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా వివిధ రాజకీయ నాయకులతో నిర్వహించిన సమీక్షలో తెలుగుదేశం పార్టీ తరపున పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు ఓట్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలు, అవినీతికి, తప్పుడు విధానాలన అవలంభిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యదు అందజేశారు.

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఓటర్ల జాబితాలో తెలిసి తప్పుడు విధానాలు అవలంభించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యదు చేసామని వర్ల రామయ్య తెలియజేశారు. రాష్ట్ర భవిష్యత్తుకై యువత కదలి వచ్చి ఓటర్లుగా నమోదు చేసుకొని అరాచక పాలనకు స్వస్తి పలకండని ఆయన పిలుపునిచ్చారు.

వర్ల రామయ్య మాట్లాడుతూ...
"చిలకలూరిపేట నుంచి గుంటూరుకు మంత్రి విడదల రజినీని మార్చారు. విజయవాడ వెస్ట్ నుంచి సెంట్రల్‌కు మాజీ మంత్రి వెల్లంపల్లిని, వేమూరు నుంచి సంతనూతలపాడుకి మంత్రి మేరుగను, మంత్రి సురేష్ ను ఎర్రగొండపాలెం నుంచి కొండేపికి ఇలా ఒక చోట నుంచి ఇంకోచోటకి జగన్ రెడ్డి ఇన్‌ఛార్జ్‌లను బదిలీ చేశాడు. చిలకలూరిపేటలో ఉన్న ఓటర్లను గుంటూరుకు, విజయవాడ వెస్ట్ అనుకూల ఓటర్లను సెంట్రల్‌కు, వేమూరు ఓటర్లను సంతనూతలపాడుకు మార్చుకొవాలని ప్రయత్నాలు చెస్తున్నారు. ఇప్పటికే ఓట్ల మార్పిడికై సంబంధిత అధికారులకు పెద్ద సంఖ్యలో దరఖాస్తుల చెసినట్లుగా తెలిసిందన్నారు. ఇవి అన్నీ దొంగ ఓట్ల ప్రక్రియలో భాగం. తప్పుడు విధానాలు, దొడ్డి దారుల్లో ఎన్నికలకు వెళ్లాలని వైసీపీ ప్రయత్నిస్తుంది.

కింది స్థాయి అధికారులందరికీ చెప్తున్నాం...తప్పుడు విధానాలకు మీరు బాధ్యులవ్వకండి. మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పారు కదా అని తప్పుడు విధానాల్లో ఓట్లు నమోదు చేస్తే కలెక్టర్ గిరీషాకు పట్టిన గతే మీకు పడుతుంది. 81 రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం రాబోతుంది. తప్పు చేసిన అధికారులను వదిలే ప్రసక్తే లేదు. గజిటేట్ ఆఫీసర్‌గా సంతకం పెట్టే హక్కు లేని ఒక ఎలక్ట్రిటీ ఆఫీసర్ ఇంటర్ మీడియట్ చదివిన వ్యక్తి కూడా గ్రాడ్యయేట్ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాడు. అతన్ని పట్టుకొని వెంటనే అతనిపై చర్యలు తీసుకోండని డిమాండ్ చేసాం. తప్పుడు ఓట్ల రిజిస్ట్రషన్‌పై విజయవాడ మున్సిపల్ కమీషర్‌కు చెప్తే అతను ఈ విషయాన్ని సరిగా పరిగణలోకి తీసుకోలేదు.

Fool Proof Voter Listతో ఎన్నికలకు వెళ్లాలి. ఇంకా ఓటర్ల జాబితాలో అవకతవకలున్నాయి. 50, 100, 1500 మంది ఓటర్లు ఉన్న ఇళ్లులున్నాయి. భారతదేశంలో 1500 ఓట్లు ఉన్న కుటుంభమే లేదు. ఓటర్ల జాబితాలో ఇంకా దొంగ ఓట్లున్నాయని ఎన్నికల కమీషనర్ ఒప్పుకున్నారు. యుద్ధప్రాతిపదికన దొంగ ఓట్లను తొలిగించి, వాటికి కారణమైన వారపై కూడా చర్యలు తీసుకోవాలని మరోసారి ఫిర్యాదు చేసాం. కలెక్టర్ గిరీషా మీదే కాదు తప్పు చేసిన ఐఏఎస్, ఐపీఎస్‌ల మీద కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఓటర్లందరికీ నా విజ్ఞప్తి.. తప్పుడు విధానాలు, అవినీతి, అరాచక ప్రభుత్వాలకు స్వస్తి పలికి మన గురించి ఆలోచించి చిత్తశుద్ధితో పని చేసే, ప్రజా సంక్షేమాన్ని ఆలోచించే ప్రభుత్వాన్ని ఎన్నుకోండి. రాష్ట్రంలో మొత్తం 4,08,07,256 ఓటర్లు ఉన్నారు. అందులో 2,00,74,322 పురుషులు, 2,07,29,452 స్త్రీలు ఉన్నారు. యువ ఓటర్ల సంఖ్య తక్కువగా ఉంది. రాష్ట్ర యువతకు కూడా నేను విజ్ఞప్తి చూస్తున్నాను... గౌరవ బాధ్యత కలిగిన పౌరులుగా యువత కదలి రావాలి. ఓటర్ల నమోదుకు ఇంకా గడువు ఉంది గనుక ఓటు హక్కు పొందేందుకు అర్వత గలవారు త్వరగా నమోదు చేసుకోవాలి. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదై ఓటు అనే ఆయుధంగా ఈ అరాచక, అవినీతి పరిపాలను తిరిమికొట్టి చంద్రబాబు గారి ప్రజాస్వామ్య పరిపాలనకు స్వాగతం పలకాలని వర్ల రామయ్య తెలియజేశారు.

## నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ -2 పోటీలు

ప్రారంభమైన మూడవ దశ క్రికెట్ పోటీలు
14వ రోజు 10 జట్ల మధ్య 5 మ్యాచ్‌లు
మంగళగిరి టౌన్, జనవరి 22: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలు కొనసాగుతున్నాయి. మూడో దశ పోటీలు సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమయ్యాయి. 14వ రోజు ఈమని వర్సెస్ రాజు సీసీ మధ్య జరిగిన మ్యాచ్ లో రాజు సీసీ జట్టు విజయం సాధించింది. సూపర్ కింగ్స్ వర్సెస్ లోకల్ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో లోకల్ లెవెన్ జట్టు గెలుపొందింది. కె.బి.సి యూత్ వర్సెస్ ఆంధ్ర బుల్లెట్స్ మధ్య




జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర బుల్లెట్స్ జట్టు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జూనియర్స్ వర్సెస్ అన్‌స్టాపబుల్ క్రికెటర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అన్‌స్టాపబుల్ క్రికెటర్స్ జట్టు, పెనుమాక వారియర్స్ వర్సెస్ సి.హెచ్.వి పాలెం అంబేద్కర్ యూత్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సి.హెచ్.వి పాలెం అంబేద్కర్ యూత్ జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మరియు మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి రూ. లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతి రూ. 50 వేలను యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.













# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699




# 'ఊరు పేరు భైరవకోన'

**ప్రేక్షకులకు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సందీప్ కిషన్**

హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ ల మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మొదటి రెండు పాటలు- నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా చార్ట్‌బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా నిర్వహించిన ఈవెంట్ లో ట్రైలర్ ని లాంచ్ చేసింది. సందీప్ కిషన్, వర్షా బొల్లమ్మ మధ్య వండర్ ఫుల్ లవ్ కెమిస్ట్రీ తో ప్రారంభమైన ట్రైలర్ తర్వాత భైరవకోన అనే ఫాంటసీ ప్రపంచంలోకి ప్రేక్షకులని తీసుకెళ్ళింది. 'గరుడ పురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవకోన' అనే వాయిస్ ఇంట్రోతో భైరవకోన ఫాంటసీ ప్రపంచాన్ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు." భగవంతుడి ఆధీనంలో కూడా లేనిది కర్మ సిద్ధాంతం.. లిఖించబడిందే జరుగుతుంది. రక్తపాతం జరగనీ". "చేతికి అంటిన రక్తాన్ని కడిగినంత సులువు కాదు.. చేసిన పాపాన్ని కడగడం"అనే డైలాగ్స్ కథపై చాలా క్యురియాసిటీని పెంచాయి. సందీప్ కిషన్ ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ కనపరిచారు. యాక్షన్ సీక్వెన్స్ లో ఇంటెన్స్ గా కనిపించారు. వర్షా బొల్లమ్మ పాత్ర ఆకట్టుకుంది. ఆమె ఒక యాక్షన్ సీక్వెన్ లో కనిపించడం చాలా ఆసక్తికరంగా వుంది. దర్శకుడు విఐ ఆనంద్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే ఫాంటసీ అడ్వెంచర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని ట్రైలర్ భోరోసా ఇస్తోంది. శేఖర్ చంద్ర అందించిన నేపధ్య సంగీతం విజువల్స్ ని మరింతగా ఎలివేట్ చేశాయి. రాజ్ తోట కెమరాపనితనం బ్రిలియంట్ గా వుంది. విజువల్స్ చాలా గ్రాండ్ గా వున్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. వీఎఫ్ఎక్స్ టాప్ క్లాస్ లో ఆకట్టుకున్నాయి. మొత్తానికి ఫాంటసీ విజువల్ వండర్ ని ప్రజెంట్ చేసిన ట్రైలర్ చిత్రంపై అంచనాలని మరింతగా పెంచింది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందీప్ కిషన్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా ముద్దు బిడ్డ, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి నేడు. ఆయన్ని స్మరిస్తూ మా ట్రైలర్ ని లాంచ్ చేశాం. దర్శకుడు విఐ ఆనంద్ గారు అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్నట్లుగా, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని దాదాపు రెండున్నరేళ్ళు ఈ చిత్రం కోసం ఒక బాధ్యతతో పని చేశాం. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలనే బాధ్యత ఎంత వుందో అంతకంత నిర్మాత అనిల్ సుంకర గారికి, రాజాకి, నాకు, సినిమాలో పని చేసి అందరికీ ఈ చిత్రం పెద్ద విజయం సాధించడం మా అందరికీ చాలా అవసరం. ఆ బాధ్యతని అవసరాన్ని ప్రతిరోజు గుర్తు చేసుకుంటూ పని చేశాం. ఇందులో నిజమేనే చెబుతున్నా పాట చాలా పెద్ద హిట్ అయ్యింది. దీనికి పూర్తి కారణం ప్రేక్షకులు ఆదరణ. చాలా గొప్పగా ఆదరించారు. ఫిబ్రవరి 9న దెయ్యాలు, భూతాలు, మ్యాజిక్కు, మంచి హ్యూమర్, పాటలు, బోలెడంత యాక్షన్ వున్న చిత్రాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. ఊరు పేరు భైరవకోన కమర్షియల్లీ ప్యాకేజ్డ్ ఎంటర్ టైనర్. ఫిబ్రవరి 9న సినిమా థియేటర్స్ లోకి వస్తుంది. తప్పకుండాఅందరినీ ఎంటర్ టైనర్ చేస్తుంది" అన్నారు

హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు విఐ ఆనంద్ గారికి ధన్యవాదాలు. సందీప్ కిషన్ అమెజింగ్ కోస్టార్. గ్రేట్ ప్రొడ్యూసర్స్ ఎక్కడా రాజీపడకుండా సినిమాని చాలా గొప్పగా నిర్మించారు. శేఖర్ చంద్ర గారు చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. నిజమేనే చెబుతున్న పాటకు చాలా అద్భుతమైన రీచ్ వచ్చింది. ప్రేమికులందరికీ థాంక్స్( నవ్వుతూ). ఫిబ్రవరి 9న ప్రీ వెలెంటైన్ ట్రీట్ లా ఈ సినిమాని చూడండి. ఖచ్చితంగా నచ్చుతుంది. సినిమాలో ప్రేమకథ థ్రిల్ ఇస్తుంది. ఖచ్చితంగా అందరూ థియేటర్స్ లోనే చూడండి. ఇది గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే మూవీ" అన్నారు.






Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan